ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 23 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రైల్వేస్టేషన్ నుంచి 150 మీటర్ల దూరంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైందని రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. సోమవారం ఉదయం రైల్వే కి మ్యాన్ శ్రవణ్‌కు మార్ ట్రాక్ చెకింగ్ చేస్తుండగా రైల్వే సమీపంలో 30 నుంచి 35 సంవత్సరాలున్న బ్లాక్ జీన్స్ ప్యాంట్, తెలుపు ఆకాశపు నీలపు రంగు అంగి దరించి ఉన్నాడని తెలిపారు. కి మ్యాన్ అట్టి మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అతని చేతిపై ఐ లవ్ యు వెంకటేష్, లోకేష్ టాటూ అని పచ్చ బొట్టు రాసి ఉందని తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురీ లో నిల్వ చేశారు. గుర్తిస్తే రూరల్ ఎస్ఐకు ఫోన్ చేయాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం

### సిపిఐ నుంచి గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులకు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అభినందనలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం దుప్పల్లి సిపిఐ నుండి సర్పంచిగా ఎన్నికైన జావిద్, గ్రామ వార్డు నెంబర్లను సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అభినందనలు తెలిపారు. వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో బాధ్యతలు చేపట్టి సర్పంచులు గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యానాల దామోదర్, మండల కార్యదర్శి చలిగంజి వీరస్వామి, దూప్పెల్లి గ్రామ శాఖ మండల కౌన్సిల్ యాదయ్య, కట్ట యాదయ్య, బోలవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాణ స్వీకారంతో పాలనకు శ్రీకారం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని 31 గ్రామ పంచాయతీల నూతన సర్పంచ్, పాలకవర్గం ప్రమాణస్వీకారంతో పాలనకు శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పుతో ఘన విజయం సాధించిన నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పాలన బాధ్యతలు చేపట్టింది. కోతులపురం సర్పంచ్ కురిమిద్దే వినోద శ్రీనివాస్, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్యలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారిగా అమలు చేస్తామని గ్రామ అభివృద్ధి కోసం పథకాలను పూర్తిస్థాయిలో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలనను అందజేస్తామని, కమ్యూనిస్టు సర్పంచులు అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. మండలంలో సిపిఐ రెండు సర్పంచ్ స్థానాలు, రెండు ఉపసర్పంచ్ స్థానాలు, 15 వార్డు సభ్యులు విజయం సాధించారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** గ్రామపంచాయతీలలో కొత్త కొలువుదీరిన సర్పంచులు,వార్డు మెంబర్లు గ్రామాల అభివృద్ధికి శక్తివంతన లేకుండా పనిచేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు సూచించారు. మెదటి విడతలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.మండలంలోని చల్మేడ గ్రామ సిపిఐ సర్పంచ్ అభ్యర్థి బండమీది యాదయ్య,మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ చీకటి మామిడి,ఎలగలగూడం గ్రామాలలో గెలుపొందిన సిపిఐ వార్డు మెంబర్లను సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు,జిల్లా సమితి సభ్యులు బొమ్మరబోయిన లాలు,సురిగి చలపతి,మండల కార్యదర్శి చాపల శ్రీను,మండల కార్యవర్గ సభ్యులు వనం ఎంకన్న,ఈదులకంటి కైలాస్,కట్కూరి లింగస్వామి,దశరథ తదితరులు పాల్గొన్నారు.








## పకడ్బందీగా ఎస్ఐఆర్ ఓటర్ జాబితా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎస్ఐఆర్ ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్‌తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఎస్ఐఆర్ నిర్వహణ, ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తూ ఓటర్ జాబితాలో జెండర్ సవరణ, పేర్లు సవరణ, ఫోటో సవరణతో పాటు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారి జాబితా, 40 సంవత్సరాల కంటే ఎక్కువ ఉన్న వారి జాబితా సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో 2002లో నిర్వహించడం జరిగిందని, ఎస్ఎస్ఆర్ 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎస్ఐఆర్ 2002 జాబితాతో మ్యాపింగ్ ప్రక్రియ బూత్ స్థాయిలో త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్‌డిఓలు సూర్యనారాయణ, వేణుమాధవ్, శ్రీనివాసులు, తహశీల్దార్ కృష్ణయ్య, ఎలక్షన్ డిటి వేణు పాల్గొన్నారు.

## బుద్ధవనానికి పాఠశాల విద్యార్థులు

### టికెట్లపై సగం రాయితీ

**ప్రజాపక్షం/నందికొండ:** పిఎం.శ్రీ ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమం అమలుతో నాగార్జునసాగర్,బుద్ధవనం పర్యాటక ప్రాంతాలకు పాఠశాల విద్యార్థుల సందర్శనలు గణనీయంగా పెరిగాయని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.విద్యార్థుల్లో చారిత్రక,సాంస్కృతిక అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఫలప్రదంగా కొనసాగుతోందన్నారు.ప్రాథమిక,ఉన్నత స్థాయి పాఠశాలల విద్యార్థులు తరగతి గదికి పరిమితం కాకుండా చరిత్రను ప్రత్యక్షంగా తెలుసుకునేలా నాగార్జునసాగర్, బుద్ధవనం వంటి ప్రముఖ పర్యాటక కేంద్రాలను పిఎం శ్రీ ఎక్స్‌పోజర్ విజిట్‌లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు బుద్ధవనం ప్రాజెక్టు తరఫున వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.దీనికి సానుకూలంగా స్పందించిన సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలస్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారులకు పాఠశాలల విద్యార్థులు పి.ఎం. శ్రీ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా నాగార్జునసాగర్, బుద్ధవనాన్ని సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయానికి బుద్ధవనం ప్రాజెక్టు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు బుద్ధవనం సందర్శించే పాఠశాల విద్యార్థులకు ఎంట్రెన్స్ టికెట్లపై 50 శాతం రాయతీ అందిస్తున్నట్లు ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య స్పష్టం చేశారు.





## సిపిఐ వార్డ్ మెంబర్ భిక్షంకు సన్మానం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని తిమ్మిరెడ్డి గూడెం గ్రామంలో 7వ వార్డ్ నెంబర్‌గా గెలిచిన సిపిఐ అభ్యర్థి కత్తుల బిక్షం ను పార్టీ కార్యాలయంలో శాలువతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమనికి జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి జిల్లా యాదగిరిలు హాజరతయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పరిపాలనలో ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడడం వార్డు మెంబర్ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బోస్క పరమేష్,ప్రసాద్ రెడ్డి,నాగేష్,శ్రీనివాస్ రెడ్డి, పల్వాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్య నీతుకు ధనుర్‌ముఖి అవార్డు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైద్రాబాద్ ఆదర్శనగర్ బిర్ల సైన్స్ అకాడమిలోని భాస్కర ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ధనుర్మాస సంగీత నృత్య మహోత్సవంలో భాగంగా తెలంగాణ విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో పట్టణంలో భూక్య రాంబాబు అరుణల కూతురు భూక్య నీతు అద్భుతంగా నృత్య ప్రదర్శన చేయడంతో నటుడు డాక్టర్ బాలిరెడ్డి పృద్వీరాజ్ చేతులమీదుగా ధనుర్ముఖి అవార్డు, మెమొంటోను అందుకుంది. కార్యక్రమంలో మిమిక్రి ఆర్టిస్ట్ రమేష్, తెలుగు చలనచిత్ర కొరియోగ్రాఫర్ నిక్షన్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు జాయింట్ డైరెక్టర్ శశిశ్రీ, హెల్త్ ఫిట్నెస్ మోటివేటర్ అనుప్రసాద్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి సస్పెన్షన్

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలంలోని తేర్యాలకు చెందిన భూరెడ్డి రవిందర్ రెడ్డి, గంగుల వెంకట్ రెడ్డిలు గత సర్పంచ్ ఎన్నికలలో పార్టీ ఆదేశాలను కాదని ఇతరులకు సహకరించారని ఆరోపిస్తూ ఉమ్మడి నల్లగోండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ నుండి 6 సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తేర్యాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలగాని రాజు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రభాకర్, దాసరి మల్లారెడ్డి, భూరెడ్డి దయాకర్ రెడ్డి, చామల ఇసూప్ రెడ్డి, బొంగు లచ్చయ్య, ఇంద్రాల ప్రహ్లాద, క్రిష్ణ, ఇంద్రాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ వైద్యశాల భవనం ప్రారంభం

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ:** కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో కోదాడ పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును తాగించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించి గొర్రెలపెంపకం దారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సకాలంలో తమ జీవాలకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా పశు సంవర్ధక జిల్లా అధికారి దామర్ల శ్రీనివాస్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, యర్నేని వెంకటరత్నంబాబు, బషీర్, కందుల కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌వీఎన్ 'త్రిలుమినా' వేడుకలు ప్రారంభం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్టలోని ప్రముఖ విద్యాసంస్థ ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ 30 వసంతాల వేడుకలను (త్రిలుమినా) సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించగా, పాఠశాల యాజమాన్యం గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ మాధురి, డైరెక్టర్లు వృతిక్, హిమాంశులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఎస్‌వీఎన్ సంస్థను తన సొంత పాఠశాలగా భావిస్తానని, గత మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ప్రారంభ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొలువుదీరిన పాలక మండలి




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకమండలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ కార్యదర్శిలు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆత్మకూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, తిమ్మాపురం కొసన లక్ష్మమ్మ కిష్టయ్య, సర్వేపల్లి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, పల్లెర్ల తండ మంజుల నరసింహ, పోతిరెడ్డిపల్లి నాగుల సత్యనారాయణ, పారుపల్లి దయ్యాల మాధవి శ్రీనివాస్, కొరటికల్ కట్టెకోల సుశీల హనుమంత్ గౌడ్, మురిపిరాల ఆంబోతు దనమ్మ శంకరయ్య, సింగారం పన్నాల వనజ సత్తిరెడ్డి, టి.రేపాక బండ శ్రీను, సారగండ్ల గూడెం సారగాండ్ల చలమయ్య, రాయిపల్లి ఇంద్రాల అంజయ్య, ఉప్పలపహాడ్ చిన్నం బీరప్ప, పుల్లయు గూడెం నరాముల రామలింగయ్య, లింగరాజుపల్లి ఎర్ర సోమిరెడ్డి, రాఘవాపురం ఎరుకల యతీశ్వర్ గౌడ్,కూరెల్ల గడ్డం ముత్తమ్మ,రహీన్ ఖాన్ పేట సూదగాని కళావతి,ఖప్రాయపల్లి కొంగరి యాదగిరి,మోదుబాయి గూడెం కట్టెకోల శ్రీహరి,పల్లెపహాడ్ సుంకరి మంజుల,తుక్కాపురం,సంగెపాక శ్రీవాణి, మోదుగుంట సోలిపురం ఎల్లారెడ్డి సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. వీరితోపాటు ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు నాయకులు అభినందనలు తెలిపారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్రామశాఖ అధ్యక్షుడి బహిష్కరణ



**ప్రజాపక్షం/అర్వపల్లి** : కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కాసర్లపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం లింగరాజుతోపాటు బుషిపాక రమేష్, గైగుల్ల శ్రవణ్, వద్దిగల్ల బన్ని, వేముల ఉపేందర్, నల్లగుంట్ల రవి, బొల్లం శ్రీశైలంలను పార్టీ నుండి తక్షణమే బహిష్కరిస్తున్నట్లు మండల అధ్యక్షుడు మోరపాక సత్యం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంచాల లలితా రాంమ్మూర్తి గెలుపును జీర్ణించుకోలేక, సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రజలపైకి కుర్చీలు విసిరి, కార్యకర్తలపై దాడి చేసి పార్టీ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించినందున జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అనుమతితో పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బహిష్కరణ వేటు తక్షణమే అమలులోకి వస్తుందని, ఈ రోజు నుండి పార్టీకి ఆ వ్యక్తులకు ఎలాంటి సంబంధంలేదన్నారు. పార్టీలోని వ్యక్తులు ఎవరైనా ప్రోత్సహిస్తే వారిపై కూడా పీసీసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గ్రామశాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా కూరాకుల యుగేందర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దరూరి యోగానందాచార్యులు, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, శిగ నసీర్ గౌడ్, వల్లాల ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి


**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బాలచెలిమి జాతీయస్థాయి కథల పోటీలో హరిచందన ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైద్రాబాద్ హిమాయత్‌లో ఆదివారం చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమి బాలచెలిమి నిర్వహించిన జాతీయ స్థాయి యువతరం కథల పోటీలో మిర్యాలగూడకు చెందిన చిలుకూరి హరిచందన రాసిన అమ్మో కోతుల కథకు బహుమతి లభించగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సెక్రటరీ రావిశారద, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమి చైర్మన్ మణికొండ వేదకుమార్, కన్వీనర్ గరిపల్లి అశోక్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు, ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్తలు పుప్పాల కృష్ణమూర్తి, వురిమళ్ల సునంద, వడ్డేపల్లి వెంకటేష్, కూరెళ్ల పద్మాచారి, ముక్కామల జానకిరామ్ తదితరులు హరిచందనను అభినందించారు.

## కాకా సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి గడ్డం వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి(కాకా) 11వ వర్ధంతి, స్వర్గీల మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ.రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శౌరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముల్లగిరి కాంతయ్య, ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, నాయకులు పెరుమాళ్ల ధనమ్మ, చింతమళ్ల విజయ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయం తట్టుకోలేకనే చంద్రబాబుపై విమర్శలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఫలితాల్లో టీడీపీ విజయాన్ని చూసి తట్టుకోలేక కేసీఆర్ టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుపై విమర్శలు చేస్తున్నారని టీడీపీ నాయకులు పోగుల సైదులుగౌడ్ అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయం కోసం తెలుగు ప్రజల మధ్య ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చంద్రబాబునాయుడుని తిట్టడం సరైందికాదన్నారు. తెలంగాణాలో టీడీపీ బలం పెరుగుతుండడంతో భయంతో పదేపదే చంద్రబాబునాయుడు మీద ఆరోపణలు చేయడం రాజకీయ చేతగానితనానికి నిదర్శనమన్నారు. అన్నం పెట్టిన చేతిని ఎదుగుదలకు చేయూతనిచ్చిన మనిషిని మరిచిపోతే పుట్టగతులు ఉండవని అన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు



## గౌరికుంట తండా అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నూతనంగా ఎన్నుకోబడిన గౌరికుంట తండా పాలకవర్గం సోమవారం రోజు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. గౌరికుంట తండా సర్పంచ్‌గా రమావత్ దీప్‌లాల్, ఉప సర్పంచ్‌గా సబావత్ అనిత, వార్డు సభ్యులుగా వినోద్, కంసేలీ, జైలెసింగ్, వినోద్, మంజుల, బాలోజీ, మంజులలు కొలువు దీరారు. ఈసందర్భంగా సర్పంచ్ దీప్‌లాల్ మాట్లాడుతూ గౌరికుంట తండా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మేజర్ గ్రామ పంచాయతీ కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా సర్పంచ్‌గా ఎన్నుకోబడిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్యలను మిగిలిన 13 మంది వార్డు సభ్యులను స్పె షల్ ఆఫీసర్ సుధీర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని 12 గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి వారి పదవులలో కొలువుదీరారు. మండల కేంద్రంలో పుట్టల సందీప్ కుమార్ అన్నపరెడ్డిగూడెంలో చల్ల శ్రీనివాస్ యాదవ్,శెట్టిపాలెంలో పెదమాం సైదులు, మొల్కపట్నంలో జేరిపోతుల మౌనిక, సల్కునూరు నారాబోయిన సతీష్,మంగాపురంలో చక్కని సత్యం రావులపెంట చంద్రయ్య,లక్ష్మీదేవి గూడెంలో ఎలికట్టె భరత్,ఆమనగల్లులో పిల్లల సందీప్,తిమ్మారెడ్డి గూడెం దేశ బోయిన శ్రీనివాస్ రెడ్డి,బుగ్గవాయిగూడెంలో బుర్రి లక్ష్మి,లు ఉప సర్పంచ్ వార్డు మెంబర్‌లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండలంలోని 28 గ్రామపంచాయతీలో గెలుపొందిన నూతన సర్పంచులు,ఉపసర్పంచ్లు,వార్డ్ మెంబర్లను మండల వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల యందు సోమవారం పదవి స్వీకరణ కార్యక్రమంలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను సాధారంగా ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గాయంవారిగూడెం గ్రామ నూతన సర్పంచ్ ధారావత్ జ్యోతి రాములు నాయక్ అన్నారు. సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి గోపి, కార్యదర్శి భద్రమ్మ చేతుల మీదుగా నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఉపసర్పంచ్‌గా కలకోట్ల మణెమ్మ శ్రీను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల కృష్ణయ్య గౌడ్, కలకోట్ల సంజీవ, వార్డు సభ్యులు ధరావత్ లాలోజి, రమేష్, ధరావత్ అనిత, పల్లా స్వప్న, బుజ్జి పాల్గొన్నారు.

**గుర్రంతండలో...** గ్రామ పంచాయితీని అభివృద్ధి పథంలో నడిపేందుకు తమవంతు కృషి చేస్తామని గుర్రం తండ గ్రామ సర్పంచ్ ధరావత్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ కట్కోజు యశోద అన్నారు. సోమవారం ప్రత్యేక అధికారి గోపి చేతుల మీదుగా పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్, ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మండలంలోని బాలెంల గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన గాలి మమత నగేష్, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్, ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రెడ్ ఇండియా అధ్యక్షులు పటేల్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆకుపాముల పాలకవర్గం ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని ఆకుపాముల గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ విలాసకవి వసుందర రమేష్‌రాజు ప్రమాణ స్వీకారం చేయగా, ఉప సర్పంచ్ కేశగాని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తామని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలిపారు.ఈ సందర్భంగా తేర్యాల సర్పంచ్ మంత్రి లతా స్వామి మాట్లాడుతూ గ్రామాలలో పేరుకు పోయిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తూ,గ్రామ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా ఐబీఏఈ తరుణ్, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,ఉప సర్పంచ్ బాజ




మోహన్, వార్డు సభ్యులు కొలనుపాక రమ్య, ఇంద్రాల ప్రహ్లాద,అండాలు, బాలగాని మాదవి,బుంగపట్ల శ్రీను, పల్లపు కనకరాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** :మండలంలోని జూలూరు, పిలాయిపల్లి, పెద్దగూడెం గ్రామాల గెలిచిన నూతన సర్పంచి ప్రమాణస్వీకారోత్సవాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని సర్పంచులుగా అధిక మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించారని అభినందించారు. పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య (పిలాయిపల్లి) ఫకీరు లతా నర్సిరెడ్డి (పెద్దగూడెం) కాసుల అంజయ్య గౌడ్ (జూలూరు)ల ప్రమాణస్వీకారం ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొని సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు సన్మానం చేశారు. డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి, పిలాయిపల్లి ఉప సర్పంచ్ బందారపు లక్ష్మ ణ్ గౌడ్, జూలూరూ ఉపసర్పంచ్ దాసరి నరసింహ, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం నర్సాపురం ప్రమాణ స్వీకారోత్సవానికి పాల్గొన్న అధికారులు గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు ఎంపీఓ సయ్యద్ అంజుమన్ భాను నూతన సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య, ఉప సర్పంచ్ మంటుపల్లి శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేల్పుల కలమ్మ, కావటి భాగ్యమ్మ, వేల్పుల వెంకటేశ్వర్లు, వేల్పుల మంగమ్మ, కూరెళ్ళ సంధ్యా, బుంగపట్ల నరహరి, నార్కెట్పల్లి ఆంజనేయులు, పార్టీల నాయకులు కావటి ఉప్పలయ్య, కావటి నరసింహ, సిపిఐ నాయకులు ఎల్లంకి మహేష్, ఓర్సు స్వామిపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జిబ్లక్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలిపించినందుకు గాంధీజీ సాక్షిగా గ్రామ ప్రజలందరికీ ఫిల్టర్ ఉచిత మంచి నీళ్లు అందిస్తానని నూతన సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రమాణ స్వీకార మహోత్సవంలో స్పెషల్ ఆఫీసర్ సర్పంచ్‌గా తనను, ఉప సర్పంచ్‌గా ఆర్ల లింగస్వామి యాదవ్ వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ముమ్మడి నరసింహచారి, పోకల శివలీల, చిరంజీవి, శంకరయ్య, కొమ్ము కృష్ణ, పగుడాల జ్యోతి, నరసింహ, మీసాల



నర్మదా, కృష్ణ, కడమంచి శివ, తంగడ పల్లి మమత మల్లేష్, తంగడ పల్లి కిష్టయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పాలకవీడు:** మండలంలో మూడో విడతజరిగిన రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామపంచాయతీ పాలకవర్గాలు అధికారుల సమక్షంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. వారి వారి అధికారం పట్ల విదేయతతో, రాగ ద్వేషాలు లేకుండా



ప్రజల సమస్యలు తీర్చి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అధికారులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని గెలుపొందిన సిపిఐ రహమంతాపూర్ సర్పంచ్ రాములమ్మ, శేసాయికుంట సర్పంచ్ వరికుప్పల స్వప్న, ఖానాపూర్ సర్పంచ్ తిప్పర్తి ప్రతిమ విజేందర్‌రెడ్డిలు సోమవారం గ్రామ పంచా



యతీ కార్యాలయాల్లో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పాటు ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి గుండాల మండలంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న 20 గ్రామ పంచాయతీలలో సోమవారం నూతన పాలక వర్గాలు కొలువుదీరాయి. నూతన సర్పంచ్‌లుగా, ఉప సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా గుండాల గ్రామ నూతన సర్పంచ్‌గా బి. ఐలయ్య ప్రమాణ స్వీకారణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య హాజరు కాగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ నూతన సర్పంచ్ బి. ఐలయ్య, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సోమవారం పొన్నగంటి కృష్ణయ్య పదవి ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తవక్లాపూర్ గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని సర్పంచ్ కృష్ణయ్యను సన్మానించారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;**



చిన్నఅడిశర్లపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని నూతనంగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన ఆ గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్ అన్నారు. సోమవారం చిన్నఅడిశర్లపల్లి గ్రామ కార్యాలయంలో ఆయన చేత స్పెషల్ ఆఫీసర్ చిన్నఅడిశర్లపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప సర్పంచ్‌గా గడ్డం జ్యోతి రవి ప్రమాణ స్వీకారం చేశారు. వార్డు సభ్యులుగా భూతరాజు లక్ష్మయ్య, ఇంద్రకంటి సత్యనారాయణరెడ్డి, కూర దేవేందర్, ఏద్పుల నర్సింహా, ఇమ్మడి వెంకటమ్మ అంజయ్య, ఇస్లావత్ సురేష్, సరిత దశరథలు ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రజల ఆశలే మార్గదర్శకంగా ముందుకు సాగుతాం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా గెలుపొందిన గరిక సత్యనారాయణని, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు కృషి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిపించిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే బీబీనగర్, రాఘవపురం, గూడూరు గ్రామాలను సందర్శించి సర్పంచులను అభినందించారు. ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత సర్పంచులదేఅని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గ్రామాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని, ప్రతిపక్షాలు సహకరించాలని ఆరేగూడెం సర్పంచ్ పేరబోయిన దివ్య మకర జ్యోతీ కార్తీక్ అన్నారు. సోమవారం ఆరెగూడెంలో సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ కొల్లూరి లత నాగరాజు, వార్డు సభ్యులు బరిగెల వెంకటేష్, పల్లె భాస్కర్, మారబోయిన పద్మ పాండు, కొల్లూరి అంజనేయులు, కొల్లూరి ఉప్పలమ్మ భిక్షపతి, కొల్లూరి శ్రీహరి, పేరబోయిన మాధురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సర్పంచుల ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం 34 గ్రామపంచాయతీల్లో సోమవారం ప్రశాంతంగా జరిగిందని మండల అభివృద్ధి అధికారి వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచిగా ఎన్నికైన వారితోపాటు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ప్రశాంతంగా జరిగిందని ఆయన తెలిపారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం పరిధిలోని వెలువర్తి సర్పంచిగా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్‌ను సోమవారం ప్రత్యేక అధికారి జి.సందీప్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉక్కుర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.



**పజాపక్షం/వలిగొండ :**వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామంలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదిరింది. ప్రత్యేక అధికారి జి.సందీప్ నూతనంగా సర్పంచిగా గెలిచిన జడిగే బుచ్చయ్యను సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయించారు.






**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతన పాలక వర్గం సోమవారం కొలువుదిరింది. ప్రత్యేక అధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి నూతనంగా సర్పంచిగా గెలిచిన కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డిని సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో అతి చిన్న వయసులోనే ఉప సర్పంచ్‌గా ఆలకుంట్ల శోభ రాజు సోమవారం ప్రత్యేక అధికారి రామ్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శోభ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలో వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ రైతు సంఘం మాజీ మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వెంకిర్యాల, రహీంఖాన్ గూడెం, పడమటి సోమవారం, చిన్న రావులపల్లి గ్రామతోపాటు వివిధ గ్రామాల్లో గెలుపొందిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవంలో మండల నాయకులు పాల్గొని అభినందించారు.



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు హోరాహోరీలో విజయకేతనం ఎగరేశారు. మండల వ్యాప్తంగా 23 పంచాయతీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం కొలువుదీరారు. ఇప్పటివరకు ప్రత్యేక బాధ్యతలు చేపట్టిన అధికారుల పాలనల ముగిసింది. మండలంలోని దాతారు పల్లిలో గ్రామపంచాయతీకి, సర్పంచ్ కాల్నె సరితభాస్కర్, ఉప సర్పంచ్ ధీరావత్ నరసింహ, వార్డు సభ్యులు, ముదిగొండ నరేష్, మేడబోయిన స్వామి, బత్తిని కాటంరాజు, మేకల బాలమణి శ్రీశైలం, మేడ బోయిన శ్రావణి చంద్రశేఖర్, భాగ్యమ్మ, చుక్కల లక్ష్మి, శివప్రసాద్ , చంద్రయ్య ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలూన్ చేపట్టారు. 2024 జనవరి 30వ తేదీన నాటి పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా అధికారులకు బాధ్యతను అప్పగించింది.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఎలాంటి డబ్బులు తీసుకోకుండా నిజాయితీగా ఓట్లు వేసి మండలంలోనే అత్యధిక 805 ఓట్ల మెజారిటీతో తనను సర్పంచ్‌గా గెలిపించి జూలూరు గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలిచారనీ తన గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనని కాసుల అంజయ్య గౌడ్ అన్నారు. సోమవారం ఆయన భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన వార్డు మెంబర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. 3450 ఓట్లకు గాను 1931 మంది సర్పంచ్‌కు ఓట్లు వేసి తనపట్ల మరింత బాధ్యతను పెంచారని అన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూరు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తానని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచు పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుక్క ముత్యాలు మాట్లాడుతూ గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. గ్రామాలలో విద్యా, వైద్యం, పరిశుద్ధం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి ఫలితంలో నడిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండల వ్యాప్తంగా ఇటీవల నూతన సర్పంచులు ఎన్నికైన వారు సోమవారం గ్రామ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి మండలం స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ సి.హెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ గ్రామ సర్పంచ్‌గా ర్యాకల సంతోష శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డు నెంబరు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా జక్క రాఘవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు నెంబరు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. గౌస్‌నగర్ గ్రామ సర్పంచ్‌గా భూష బోయిన గీత శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ గడసందల మధు, నందనం గ్రామ సర్పంచ్‌గా నాగేల్లి గిరిజ రమేష్, ఉప సర్పంచ్ మొలుగు లక్ష్మయ్య, మన్నెవారి పంపు గ్రామ సర్పంచ్‌గా బోయిని కళపాండు, తుక్కాపురం గ్రామ సర్పంచ్‌గా జనగాం పాండు ఉపసర్పంచ్, వార్డు నెంబరు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.





**ప్రజాపక్షం/తుంగతుర్తి (నాగారం) :** నాగారం గ్రామ సర్పంచ్‌గా గుంటకండ్ల రామచంద్రారెడ్డి సోమవారం ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో గ్రామమంతా పండుగ వాతావరణం ఏర్పడింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు, రాజకీయాలకు అతీతంగా ప్రమాణ స్వీకారం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, గోరేటి వెంకన్న, జూలూరి గౌరీశంకర్, కట్ట శేఖర్ రెడ్డి, బిజెపి ఇంచార్జి కడియం రామచంద్రయ్యలతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ గుంజలూరు గ్రామ పంచాయితీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొల్లికొండ సైదులు, ఉపసర్పంచ్ దొనకొండ పావని మహేష్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, స్థానిక ఆఫీసర్ దయాకర్ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, గుండు నరసింహారావు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు సోమవారం ఆయా గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులచే నూతన పాలక వర్గాలు ప్రమాణ స్వీకారాలు చేశారు. కొత్తగూడెం తండ సర్పంచ్ మాలావత్ శారదసౌమ్య, ఎర్రకుంట తండ భూక్యా రవి, గుడిమల్కాపురం పోల్నేడి నర్సమ్మ శ్రీనివాసరావు, దొండపాడు చెన్నకేశి వెంకయ్య, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తమ్మారం కర్ణం హనుమయ్య, కిష్టాపురం అమీరున్‌బి దాదెబుడా, చింతిర్యాల సకినాల తిరుపతిరావు, రేబల్లె ఐలపంగు మాధవి, అడ్లూరు జెట్టి నాగిరెడ్డి, శోభనాద్రిగూడెం అమీరె విజయలక్ష్మి, పులిచింతల ప్రాజెక్టు కాలనీ కొల్లా భూలక్ష్మి, గాంధీనగర్ తండ బాణావత్ రాములు పూరిబాయ్, వజినేపల్లి కొండపల్లి సుందర్ రావు, పీక్లానాయక్ తండ లకావత్ సైదులు, నక్కగూడెం గుగులోతు శ్రీనులు ప్రమాణ స్వీకారం చేశారు.



# కొలువుదీరిన నూతన సర్పంచ్‌లు



**ప్రజాపక్షం/మునుగోడు:** పదవులు ఇవాళ ఉంటాయి రేపు పోతాయి కానీ మనం చేసిన అభివృద్ధి ఎల్లప్పుడు శాశ్వతంగా ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని మునుగోడు చీకటిమామిడి కొంపెల్లి గ్రామ సర్పంచుల వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారణ కార్యక్రమానికి హాజరై నూతనంగా గెలుపొందిన సర్పంచులకు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస నేత డిసిబిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డితో కలిసి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డ్ మెంబర్లకు ఘనంగా సాల్వలతో సన్మానించారు.





**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని 17 గ్రామ పంచాయితీల పాలకవర్గాలు సోమవారం అట్టహాసంగా కొలువుతీరాయి. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల చేత ఆయా గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. జాజిరెడ్డి గూడెం బింగి కృష్ణమూర్తి, అర్వపల్లి చిల్లంచర్ల విద్యాసాగర్, పర్యాయపల్లి బానోతు సైదులు, కాసర్లపహాడ్ మంచాల లలిత, రామన్నగూడెం కర్నాటి వెంకన్న, వెల్పుచర్ల చెరుకు వెంకటమ్మ, అడివెంల కలకోట్ల శైలేందర్, కుంచమర్తి మేడి వీరస్వామి, ఉయ్యాలవాడ పాశం కరుణ, తిమ్మాపురం బొడ్డు ఇందిర, కోమటిపల్లి నున్న యాదగిరి, సూర్యనాయక్ తండ లూనావత్ కృష్ణ, కొమ్మాల కుంటిగొర్ల శ్రీను, నాణ్యాతండ కేలోత్ కాంతమ్మ, లోయపల్లి వల్లపు గంగయ్య, కోడూరు



వల్లపు అవిలమ్మతోపాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

**ప్రజాపక్షం/చివ్వెంల :** ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్‌గా పల్లేటి వీరమ్మ వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, స్థానిక ఆఫీసర్ నజీర్, కార్యదర్శి రాంకోటి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం కట్ట కొమ్ముతండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నేనావత్ జ్యోతి పాండునాయక్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:**మండలం ఎరుగండ్లపల్లి సర్పంచ్ వల్లముల సంతోష్ ప్రచార సమయంలో గ్రామానికి అంబులెన్స్,గంథ్రాలయ ఏర్పాటు చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.తన సొంత నిధులతో ప్రమాణ స్వీకారం రోజే నూతన అంబులెన్స్ను అత్యవసర సమయంలో ఉపయోగపడేలా గ్రామస్థులకు అప్పగించారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఖుదాభాక్ష్ పల్లి గ్రామ నూతన పాలకవర్గం వార్డు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సిపిఐ పార్టీ బలపర్చిన వార్డు మెంబర్ల కి సీపీఐ గ్రామ శాఖ ద్వారా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ల సభావత్ శిరీష,మేతరి యాదయ్య,గండు మంగమ్మ,నాయకులు పొట్ట అశోక్,యాట యదగిరి,జంగిలి వెంకన్న,గండు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** చందనపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని నూతన సర్పంచ్ పెద్ది లక్ష్మి గోవర్ధన్ అన్నారు. నల్లగొండ మండలంలోని చందన పల్లి గ్రామంలో సోమవారం నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని దొరకుంట గ్రామ సర్పంచ్‌గా పాలకి సురేష్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మానిఫెస్టోలో భాగంగా గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు, ప్రభుత్వ పథకాలు అన్ని చేరవేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పత్తిపాక రమాదేవి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఉపేంద్ర, ఫాతిమా పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** మండలం పరిధిలోని తూటి పేట తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్వహించగా ఆ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ మెగావత్ మనీ,ఉప సర్పంచ్ సీతారాం సోమవారం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని స్పెషల్ అధికారి వెంకటేశ్వర్లు ప్రమాణస్వీకారం చేయించారు. వార్డు సభ్యులు మెగావత్ శ్రీరాములు,బుజ్జి, లలిత, హన్య,ముని,ఉష,కంషేలి ప్రమాణస్వీకారం చేశారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని శీతలతండ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇస్లావత్ అంబాలి బాలు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం గ్రామస్థుల సమక్షంలో ఆమె ఘనంగా ప్రమాణ స్వీకారం చేయగా ఆమెతో పాటు ఉప సర్పంచ్‌గా పాండు నాయక్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొని నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** నాంచారి పేట గ్రామాన్ని నూతన పాలకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం సందర్భంగా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామపంచాయతీలో గెలుపొందిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి షీల్డ్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఆలేరు నియోజకవర్గ నూతన సర్పంచ్‌ల ఆత్మీయ సన్మాన సభ

### యాదగిరిగుట్టలో భారీ ర్యాలీ.. హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం, లక్ష్మణ్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఆలేరు నియోజకవర్గంలోని నూతన కాంగ్రెస్ సర్పంచ్లు, ఉప సర్పంచ్‌లకు గౌరవ సూచకముగా మంగళవారం యాదగిరిగుట్టలో భారీ 'ఆత్మీయ సన్మాన సభ' నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు యాదగిరిగుట్టలోని గోశాల నుండి 5000 మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ప్రదర్శన ప్రారంభమై అక్కడి నుండి శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వీరితో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులను సన్మానిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయిలయ్య పిలుపునిచ్చారు.

## డిండి మండలంలో సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో సోమవారం సర్పంచ్‌లు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జేత్యతండా సర్పంచ్‌గా రాత్లవత్ కిషన్, బొగ్గులదోన సర్పంచ్‌గా బుద్దుల శ్రీవాణి, కామేపల్లి సర్పంచ్‌గా నకిరేకంటి రాములు, కందుకూరు సర్పంచ్‌గా బర్పటి కొండల్, ఎర్రారం సర్పంచ్‌గా బొడ్డుపల్లి వరసాల, కాల్యతండా సర్పంచ్‌గా తీజు, డాక్యతండా సర్పంచ్‌గా వడ్త్య శ్రీను, ఎర్రగుంటపల్లి సర్పంచ్‌గా మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌నగర్ సర్పంచ్‌గా లక్ష్మి దేవేందర్, జాల్ తండా సర్పంచ్‌గా ఇస్లావత్ రుక్కి, గోనబోయినపల్లి సర్పంచ్‌గా బాల్‌నారాయణ, గోనకోల్ సర్పంచ్‌గా వసిరెడ్డి రాజేందర్‌రెడ్డి, టి. గౌరారం సర్పంచ్‌గా పేర్ల కళ్యాణి, డిండి సర్పంచ్‌గా నల్లగంతుల రవి, బ్రహ్మణపల్లి సర్పంచ్‌గా బిచ్చనాయక్, చెరుకుపల్లి సర్పంచ్‌గా రామచంద్రయ్య, వావిల్‌కోల్ సర్పంచ్‌గా పేర్వాల రజిత జంగారెడ్డి, సింగరాజుపల్లి సర్పంచ్‌గా వడ్త్య వాలి, రహమంతాపూర్ సర్పంచ్‌గా రాములమ్మ, ఖానాపూర్ సర్పంచ్‌గా తిప్పర్తి ప్రతిమ, బొలనపల్లి సర్పంచ్‌గా గంగిడి స్వప్న, కింది శేషాయికుంట సర్పంచ్‌గా వరికుప్పల స్వప్న, దాసరినేమళిపూర్ సర్పంచ్‌గా రతియాబేగం, తౌవక్లాపూర్ సర్పంచ్‌గా పొన్నగంటి కృష్ణయ్య, అజియ తండా సర్పంచ్‌గా రాత్లావత్ జానకి, వీరబోయినపల్లి సర్పంచ్‌గా అరుణమ్మ, శక్రుతండా సర్పంచ్‌గా బద్యానాయక్, నిజాంనగర్ సర్పంచ్‌గా శశికళ, పెద్దతండా సర్పంచ్‌గా కాట్రావత్ చిట్టెమ్మ, శాంతిగూడెం సర్పంచ్‌గా చింతలపూడి భాస్కర్‌రెడ్డి, పడమటితండా సర్పంచ్‌గా దివ్య, కాటికబండ తండా సర్పంచ్‌గా లక్ష్మి, బురాన్‌పూర్ సర్పంచ్‌గా వెంకట్‌రాం, దేవత్‌పల్లి తండా సర్పంచ్‌గా రేఖ్యానాయక్, కుందేలుబావి తండా సర్పంచ్‌గా వెంకట్ రాంలు పదవి ప్రమాణ స్వీకారం చేశారు.

## సత్వరం పరిష్కరించేందుకే పోలీస్ గ్రీవెన్స్ డే



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా పోలీస్ గ్రీవెన్స్ డే ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పి నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు యస్పి సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు అడ్మిషన్ కానుక రూ. 10వేలు

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని శాంతి గూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా చింతలపూడి భాస్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తమ చిన్నారులను చేర్పించే తల్లిదండ్రులకు రూ. 10వేలు విద్యా అడ్మిషన్ కానుకగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని కిష్టాపురం, హటియాతండా, వాచ్యతండా, జైత్రాం తండా గ్రామపంచాయతీల్లో సోమవారం గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం జైత్రాంతండాలో పలు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు పాతూరి శరత్, గడగోజ అశోక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఇటీవల నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లను సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని తుమ్మల గూడెం గర్దాసు విక్రమ్, బోగారం కూనూరి సాయి కుమార్‌గౌడ్, సిరిపురం అంబటి ఉపేంద్ర రవీందర్, పల్లివాడ కంభంపాటి శ్రీనివాస్, కుంకుడుపాముల గౌలుసుల సత్తయ్యతోపాటు నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేయగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.









# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చండూరుః** భారతీయ గణిత శాస్త్ర మేధామి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురష్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ భార్గవ్, పులి పాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/ రామన్నపేట:** సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చెనగోని వెంకట్‌గౌడ్, కరుణాకర్, సునీత, తండు కృష్ణకౌండిన్య, అనిత, కిషన్, రవీందర్‌రావు, రాచమళ్ల శ్రీను, అమరేందర్, ఆంజనేయులు, రాధిక, రవి తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి స్కూల్‌లో...** మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల గణిత ప్రయోగాలను రూపొందించి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ యాదగిరి, డైరెక్టర్ జెవిఎన్ఎస్.మణి, ఉపాధ్యాయులు లావణ్య, విజయలక్ష్మి , మాధవి, శైలజ, రషీద్, అలీం, మల్లేష్, పూనందాసు పాల్గొన్నారు.

వివేకానందన్ డివైన్ మోడల్ స్కూల్‌లో

మండల కేంద్రంలోని వివేకానందన్ డివైన్ మోడల్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆస్మా, మల్లేష్, నాగరాజు, సుధారాణి, సునీత, విద్యాసాగర్, ముత్యాలు, రాజేశ్వరి,



ధనలక్ష్మి , సునీత, అనిత, మమత, గాయత్రి, నాగరాణి, సరిత, ఉమా, మాధవి, సింధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని తేజ టాలెంట్ పాఠశాలలో జాతీయ గణితదినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు కెనడివారు నిర్వహించే మ్యాథ్స్ టాలెంట్ టెస్టుకు విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రముఖ గణిత ఉపన్యాసకులు కె.సాంబశివ రావు, సతీష్‌ల చేతుల మీదుగా అందుకున్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణములోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ మల్లేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మ్యాథమెటిక్స్, లెజెండరీ గణిత శాస్త్రవేత్త శ్రీ నివాస రామానుజన్ జీవితం, ఆయన గణిత రంగానికి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటాన్ని పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి పూలమాలలతో సత్కరించారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో మాథమెటిక్స్ డే, క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకోని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, బెస్టియన్ జార్జ్, బ్లెస్సింగ్ ఎడ్వర్డ్, ఎస్తేర్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య రివ్యూ క్యాంప్



**ప్రజాపక్షం/భువనగిరి :** చౌటుప్పల్ పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కంటి వైద్య రివ్యూ క్యాంపు నిర్వహించారు. గత నవంబర్ 2వ తేదీన లక్కారం సెయింట్ జాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న 128 మంది బాధితుల కంటి పనితీరును పరిశీలించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు హాజరైన 53 మందిని పరీక్షించి, వారి కంటి ఆరోగ్యంపై తగు సూచనలు మరియు సలహాలు అందించారు. కాగా, రివ్యూ క్యాంప్ జరుగుతుందనే సమాచారంతో మరికొంతమంది కొత్తగా కంటి పరీక్షల నిమిత్తం కార్యాలయానికి రాగా, వారికి కూడా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న 9 మందిని గుర్తించి, వారికి వెంటనే ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. ఎంపికైన ఆ తొమ్మిది మందిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తరలించారు. పేద ప్రజల కంటి వెలుగు కోసం నిరంతరం కృషి చేస్తున్న సుశీలమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు పరిష్కారం




**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 38 ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 29, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ 2, విద్యాశాఖ, వైద్య శాఖ, సర్వే ల్యాండ్స్, సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, కోపరేటివ్, మున్సిపాలిటీ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచ్ ధూప్ సింగ్ నాయక్ ప్రమాణం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమాల తొలిరోజే సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలని ఉద్దేశంతో తాను పాలించే ఐదు సంవత్సరాలు మద్యం ముట్టబోనని, మద్యం సేవించే వారిని ప్రోత్సహించబోనని ప్రమాణం చేసి జనంలో నిలిచాడు ఓ సర్పంచ్. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గుజ్జువాని కుంట తండా గ్రామ నూతన సర్పంచ్‌గా గుగులోత్ ధూప్ సింగ్ నాయక్ విజయం సాధించారు. సోమవారం ప్రమాణస్వీకారం రోజున మద్యంపై తన గొంతును వినిపించి తొలి ప్రమాణం చేశారు.

## వెంకటస్వామి వర్ధంతి



**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లాలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపి జి.వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గడ్డం వెంకటేస్వామి వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెంట్లు పాల్గొన్నారు.

